7-1710

VISALAANDHRA, VIJAYAWADA-4. Phone. 376 No. H- 203



విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 85] విజయవాడ • 8-6-1964 సోమవారం [4 పేజీలు 7 న. పై.

భారతదేశమంతటా నేడే నెహ్రూ అస్థినిమజ్జనం

చితా భస్మ కలశంతో అల్హాబాదుకు ప్రత్యేక రైలులో రాష్ట్రపతి ప్రభృతుల పయనం

తుదిసారిగా వేలాది ప్రజల శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, జూన్ 7

కీర్తిశేషులైన శ్రీనెహ్రూ అస్థికలను భారతదేశ మంతటా రేపు ఉదయం నిమజ్జనం చేస్తారు. నిమజ్జనం జరిగే స్థలాలకు చితాభస్మ కలశాలను పంపించటం పూర్తి అయింది. త్రివేణి సంగమంలో నిమజ్జనంచేసే అస్థికల పాత్రతో నేడు ప్రత్యేక రైలులో రాష్ట్రపతి రాధాకృష్ణన్, కాబోయే ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీమతి ఇందిరా గాంధీ, నెహ్రూ మనుమలు మొదలగు వారు బయలుదేరి వెళ్లారు.

వెళ్లిన రంగుపూసిన ప్రత్యేక రైలు నెహ్రూ అస్థికలతో నేడుదయం 8-10 విలు షాలకు ఢిల్లీ స్టేషన్‌ను వదలి అలహాబాదు బయలుదేరింది.

రేపు ఉదయం ఈ అస్థికలను త్రివేణి సంగమంలో నిమజ్జనం చేస్తారు. ఈ అస్థికలను కొనిపోయే ప్రత్యేక రైలు ఢిల్లీ స్టేషన్‌ను వీడకముందు రాష్ట్రపతి రాధాకృష్ణ శ్రీ నెహ్రూ అస్థికలకు పుష్పాంజలి సమర్పించారు.

18 పెట్టెలుగల ఈ రైలులో ఉపరాష్ట్రపతి జకీర్‌హుస్సేన్, ప్రధాన మంత్రి నందా, కేంద్ర మంత్రులు, ప్రముఖ కాంగ్రెసు నాయకులు, పార్లమెంటు సభ్యులు నెహ్రూ అస్థికలతో పాటు వెళుతున్నారు. ప్రధాన మంత్రిగా ఎన్నికైన శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, లోక్‌సభ స్పీకరు సర్దార్ హుకుంసింగ్, రాజ్యసభ చైర్మన్ రాధాకృష్ణన్ కూడా ఈ రైలులో వెళ్లారు.

రైలుస్టేషన్‌లో ఆగగానే మంత్రి శ్రీచెన్నారెడ్డి వరంగల్ నుండి కృష్ణాజిల్లా కలెక్టర్ ఇన్‌చార్జి శ్రీ షేర్ మస్తాఖాలీ అక్బర్ అస్థికలపాత్రను స్వీకరించి ప్రత్యేకంగా అలంకరించిన పోలీసు శకటంపద్దకు కొనివచ్చారు. శకటంపైఅమర్చిన నెహ్రూచిత్రం ముందు ప్రత్యేక పీఠంపై అస్థిక పాత్రను ఉంచారు. అనేకమంది ప్రముఖులు, పురప్రముఖులు అస్థిపాత్రకు పుష్పగుచ్ఛాలను సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

పోలీసు శకటంపై రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య, మంత్రులు శ్రీయుతులు చెన్నారెడ్డి, పి. వి. నరసింగరావు, కోట రామస్వామి ప్రభృతులతోపాటు శ్రీ జి. యస్ ఖాజా, విజయవాడ పట్టణ మున్సిపల్ కమిషనర్ శ్రీ బుద్ధాన్, శ్రీ టి. వి. యస్ దళపతిరావు, శ్రీ అంకినీడు మున్నగువారు ఆసీనులైనారు.

'రామధున్' అలాపిస్తూ ఒక బృందం జీపులో ముందు నడువగా, దానివెంట తుపాకులను క్రిందికి ఉంచి సాయుధ పోలీసులు, పంతావ గీతాన్ని ఆలాపిస్తూ పోలీసు బాండు నడిచింది. తరువాత నెహ్రూ అస్థి పాత్ర అమర్చిన పోలీసు శకటం దారి కిరువైపులా బారులుతీరిన ప్రజానీకం 'నెహ్రూ అమర్ రహే, 'నెహ్రూ జిందాబాద్' అన్న నినాదాల మధ్య ఊరేగింపుగా ముందుకు సాగింది.

ఊరేగింపు కొంత దూరం నడవగానే అస్థి పాత్ర అమర్చిన శకటంపై ఇంత మంది కూర్చొని తమ ప్రియతమ నాయకుని చితాభస్మ సందర్శనకు అడ్డుగా వున్నందుకు ప్రజలు ఆశ్చర్యంతరం తెలిపారు దానితో శకటంపై ఉన్నవారందరూ దిగిపోయినవరకు క్రియతులు జి. యస్. రాజు బ్రహ్మయ్యగార్లు మాత్రం మిగిలారు. ప్రజల నినాదాలమధ్య ఊరేగింపు ముందుకు సాగింది. పట్టణ ప్రధానవీధులలో అనేకమంది ప్రజానీకం బారులుతీరి నిలబడి తమ ప్రియతమ నాయకుని అస్థికలను సందర్శించారు. ఈ నెల 7వ తేదీ అంతా అస్థికలను ప్రజలు సందర్శించడానికి వీలుగా మ్యూజియం భవనంలో వుంచారు. 8 వ తేదీ ఉదయం కృష్ణానదిలో అస్థినిమజ్జనం జరుగుతుంది

విజయవాడలో నెహ్రూ అస్థికల ఊరేగింపు

విజయవాడ, జూన్ 7

విజయవాడలో రేపు 8 వ తేదీ ఉదయం కృష్ణానదిలో శ్రీ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అస్థికల నిమజ్జనం సందర్భంలో జరిగే ఊరేగింపు మార్గాన్ని వివరిస్తూ పోలీసు అసిస్టెంటు కమిషనర్ శ్రీ టి. వి. రామచంద్రన్ ఈ క్రింది ప్రకటన విడుదల చేశారు:

అస్థికల ఊరేగింపు విషయంలో మొదట అనుకున్న మార్గంలో కొంత మార్పు జరిగింది.

ఊరేగింపు ఉదయం 7½ గంటలకు ఐందరు రోడ్డుమీద ఉన్న మ్యూజియం భవనంనుండి ప్రారంభమవుతుంది. టి. వి. రామయ్య పార్కువద్ద అని నినెంట్‌రోడ్డులోకి తిరిగి, ఆ తరువాత గోపాలరెడ్డి రోడ్డుగుండా, సెంట్రల్ సైక్లోస్టేషన్ మీదుగా ప్రకాశం విగ్రహం ప్రక్కనుండి లోయిడ్డిగుండా పాగిపోయి, కాళేశ్వరరావుమార్కెట్, స్టేట్‌బ్యాంక్, గాంధీ మున్సిపల్ హైస్కూళ్ళ మీదుగా రాయల్ హోటల్ వరకు వెళ్ళి అక్కడ నుండి గులామ్ మొహిద్దీన్ వీధి, కొత్తపేట చౌక్, గుండా సామరంగం చౌకు చేరుకొని, అక్కడనుండి మెయిన్‌బజార్ మీదుగా హైద్రాబాద్ రోడ్డుకు వెళ్ళి, శివాలయంకెన మీదుగా మునిసిపాలిటీ భవనం వెనుకనున్న కృష్ణానది స్నానాలరేవుకి వెళ్తుంది. అస్థినిమజ్జనం ఆ రేవులో జరుగుతుంది.

జాతీయ సమైక్యతా దినం

మే 27 నో, లేదా జూన్ 8 నో జరపాలని 50 మంది పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 6

శ్రీ శ్రీ నెహ్రూ అస్థికలను అల్లాబాదుకు సమీపంలో ఉన్న సంగమంలోనూ, దేశంలోని తదితర ప్రాంతాలలోనూ నిమజ్జనం చేసే రోజు కన్న తేదీనిగాని లేదా శ్రీనెహ్రూ అస్తమించిన మే 27 వ గాని, జాతీయ సమైక్యతా దినంగా ప్రకటించాలని యాభై మందికి పైగా సభ్యులనేడొక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

ఈ విజ్ఞప్తిపై సంతకాలు చేసినవారిలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా, జనసంఘసభ్యుడు శ్రీ పి. డి. బాజ్‌పాయ్, శ్రీ టి. రామచంద్రన్, శ్రీ అర్జునఅరోరా, శ్రీ వి. యస్ కట్టు, శ్రీమతి సొందరం రామచంద్రన్, శ్రీ గురుబీరస్వామి ప్రభృతులున్నారు.

మతతత్వ పార్టీల నిషేధం సమస్య

46 గురు సభ్యుల ప్రతిపాదనపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలోచర్చ

న్యూఢిల్లీ, జూన్ 6

దేశంలో కుల మత తత్వవాద పార్టీలను నిషేధించే సమస్యను నేడిక్కడ సమావేశమైన కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కొంతవరకు చర్చించింది

ఈ సమస్యను శ్రీమతి సుభద్రాజోషి, మరో 46 గురు సభ్యులు పార్టీలో చర్చకు తెచ్చారు.

ఈ సమస్యను తిరిగి పార్టీస్థాయిలోనూ, ప్రభుత్వస్థాయిలోగూడా చర్చించుకొనవలసి సమావేశ ప్రతినిధి ఒకరు పత్రికలవారికి చెప్పారు.

ఏ ఒక్కపార్టీ అయినా మతతత్వ సంస్థ అవునా కాదా అనేవిషయాన్ని నిర్ధారణ చేయడానికి న్యాయ విచారణ జరగాల్సి వుంటుందని శ్రీ పి. పి. కైన్ చెప్పినట్లు తెలుస్తున్నది. ఈ సమస్యను రాజకీయ స్థాయిలో మాత్రమే పరిష్కరించుకోవాలని శ్రీ కె. డి. మాళవీయా వాదించారు.

గత మూడు నాలుగేండ్లుగా యీ సమస్య కార్యవర్గం ముందున్నదేనని, యిందు పై ఒక ఏకనమం యేర్పరిచిందనీ, నిర్వాసక కార్యకలాపాలలో పాల్గొనే మతతత్వ సంస్థలను గట్టిగా అదుపులో పెట్టాలని ఆ ఏకనమం యేకగ్రీవంగా తీర్మాన్ని చేసిందనీ యీ సమావేశంలో చెప్పారు.

శ్రీమతి సిన్హా వ్యవహారం

శ్రీమతి కారక్యేశ్వరీసిన్హాపై వచ్చిన ఆరోపణలపై అటార్నీ జనరల్ జరిపిన దర్యాప్తు పలితంగా పుత్రస్సమైన పరిస్థితినిగూడా సమావేశం చర్చించి నూతన పార్టీ నాయకుడు, శ్రీ లాల్‌బహదూర్‌కి యీ సమస్యను విడచి పెట్టాలని నిర్ణయించింది.

తనపై వచ్చిన ఈ ఆరోపణల గురించి పార్టీలోచర్చజరగాలని శ్రీమతి సిన్హా కోరిందట. తనకు ఇంతకు ముందుగానే సంజాయిషీ ఇచ్చుకొనేటందుకు అవకాశం కల్పించబడినందుకు తీవ్రంగా పిర్యాదు చేసినట్లు తెలుస్తున్నది.

కలకత్తాలో:

బియ్యం వ్యాపారుల అరెస్టు

కలకత్తా, జూన్ 6

ముగ్గురు బియ్యం బోకు వ్యాపారస్తులను నేడు యిక్కడ కలకత్తా పోలీసులు అరెస్టు చేసినారు.

నెల రోజులుగా బియ్యం, ఆవమానె, చేపల వ్యాపారస్థుల దుకాణాల మీద పాగుతున్న పోలీసు దాడుల ఫలితంగా జరిగిన బోకు వ్యాపారస్తుల మొదటి అరెస్టు యిది. జీవితావసరవస్తువులదట్టాన్ని, పట్నమ బెంగాల్‌అరికి లాభాల నిరోధక చట్టాన్ని ఉల్లంఘించిన నేరాభియోగ సుమారు 800 మంది బిల్లర వ్యాపారస్తులు అరెస్టు చేయబడి శిక్షింపబడినారు.

పెదవడ్లపూడి పంచాయతీ ఎన్నికల నిలుపుదల

హైకోర్టు ఉత్తర్వు

పెదవడ్లపూడి, జూన్ 7

పెదవడ్లపూడి గ్రామ పంచాయతీ ఎన్నికలు యీ నెల 4 వ తేదీ జరగవలసి వుండగా గ్రామములోని స్వతంత్ర పార్టీ, కాంగ్రెసు పార్టీల నాయకులు హైకోర్టుకు వెళ్ళి స్టే తీసుకవచ్చారు.

మే నెల 18 వ తేదీని నామినేషన్లు తీసికొనవలసిన, కమ్యూనిస్టుపార్టీ తరపున వచ్చిన మూడు పిటిషనుగాను వప్పించిన పిటిషను నామినేషన్లు వేసినది. ఒక పిటిషను ఇందిపెంటెంట అభ్యర్థిని బలపరచటకు నిర్ణయించారు.

స్వతంత్ర పార్టీవారు రెండు పిటిషనులు, కాంగ్రెస్‌వారు ఒక పిటిషను నామినేషన్లు వేసినారు. న్యూట్రలిటీ, ఏకనమహారణల గడువు మే 22 తో పూర్తియైన తర్వాత స్టే తీసుకవచ్చారు.

పంచాయతీ ఎన్నికలలో పడ్లపూడి పంచాయతీ అధ్యక్షుడుకు పార్టీ పరంగా అవకాశం లేకుండా చేయాలనే దురుద్దేశ్యంతో స్వతంత్ర పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన యీ అక్రమచర్యలను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. వీరు శ్రీందటి సారి కూడా యిట్లాగే చేశారు.

కమ్యూనిస్టుపార్టీ తరపున నామినేషన్లు వేసినవారు భావన పిళారామయ్య, శ్రీమతి భావన అచ్చమ్మ, నాగళ్ళ రామకృష్ణయ్య, శ్రీమతి లింగినేని ఆదెమ్మ, శ్రీ యుతులు యామాల వెంకటేశ్వర్లు వల్లూరి రామకృష్ణయ్య, కూరపాటి నరసింహం గుడిమెట్ల యల్లయ్య, వంగారపాటి సుబేదార్, లింగినేని వెంకటేశ్వర్లు, చిటిదొమ్ము వెంకటేశ్వర్లు, షేక అల్లాబక్షు వీరిలో 5, 6, 7 పీట్లకు మాత్రం పోటీ గలదు. మిగిలిన వాటికి పోటీలేదు.

నూతన మంత్రివర్గం 9 న పదవీ స్వీకారం

ఖాయమని శ్రీ కామరాజ్ ప్రకటన

న్యూఢిలీ, జూన్ 6

ఎలాంటి ఇబ్బందు లెదురైనా సరే నూతన మంత్రివర్గం ఈ నెల 9 న పదవీస్వీకారం చేయడం తప్పదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు.

కానున్న ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితో జరిగిన సమావేశం అనంతరం శ్రీ కామరాజ్ పత్రికలవారితో పై విషయం చెప్పారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు కొత్త మంత్రివర్గ స్వభావంపై శ్రీ కామరాజ్‌తో చర్చించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుడుగా ఎన్నికైన పిదప శ్రీ శాస్త్రి శ్రీ కామరాజ్‌తో సమాలోచనలు జరపడం ఇది రెండవసారి నేటి సమావేశం దాదాపు నలభై నిముషాలకు పైగా సాగింది.

అంతకుముందు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా శ్రీ కామరాజ్‌ను కలుసుకొని కొత్త మంత్రివర్గాన్ని సాధ్యమైనంత త్వరలో ఏర్పాటుచేయించి ఈహాగానాలకు ఫుల్‌స్టాప్ పెట్టవలసిందిగా కోరినట్లు తెలుస్తోంది.

దాదాపు ప్రస్తుత మంత్రివర్గంలోని సభ్యులంతా కొత్తమంత్రివర్గంలో కూడా ఉండవచ్చునని అధికార వర్గాలద్వారా తెలుస్తోంది.

శాస్త్రీజీ ప్రధాని శ్రీ నందా గత అర్ధరాత్రి శ్రీ కామరాజ్‌ను కలుసుకొని ఆయనతో దాదాపు గంటసేపు సంభాషించారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శాస్త్రీజీ ప్రధాని శ్రీ నందా, శ్రీమతి ఇందిరా గాంధీతో కూడా నేడు మంత్రివర్గ నిర్మాణసమస్యపై సమాలోచనలు జరిపారు.

ఈ సమాలోచనలు నేడు బాగా ప్రొద్దుపోయిందాకా సాగాయి సమావేశం అనంతరం శ్రీ శాస్త్రి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, జూన్ 8 న అల్లాబాద్‌నుంచి తిరిగి వచ్చిన విమ్మటనే ఏదో ఒక విషయం మీకు చెప్పగలనన్నారు.

శ్రీ నందా శ్రీ శాస్త్రితో దాదాపు నలభై నిముషాలపేపు చర్చలు జరిపారు. అయితే ఆయన తమ చర్చల విషయంపై చెప్పడానికి నిరాకరిస్తూ, పిదైనా చెప్పగల అవకాశం కానున్న ప్రధానికే ఉన్నదన్నారు.

'చర్చల పరిణామాలపై నాకు చాలా ఆనందంగా ఉంది. నేనేమి చర్చించుకొన్నదంతా దేశం ముందికే తీర్చుదుతుం' దని అన్నారు.

భిలాయ్ సిమెంటు కర్మాగారం

రాయ్‌పూర్, జూన్ 6

భిలాయ్ ఉక్కు కర్మాగారం 10 కోట్ల రూపాయలు ఆదనంగా సంపాదించి దానికి అనుబంధంగా ఒక సిమెంటు కర్మాగార నిర్మాణానికి వినియోగించాలని ప్రణాళిక వేసుకుంటున్నామని ఒక అధికార ప్రతినిధి అన్నారు. సిమెంటు కర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం యిప్పటికే లైసెన్సు ఇచ్చి వుంది

సిమెంటు కర్మాగారానికి 8 వేల టన్నుల ఉత్పత్తి శక్తి ఉంటుంది. దీనికి సుమారు 10 కోట్లు ఖర్చు అవుతుంది ఈ మొత్తం అంతటినీ తిరిందడానికి భిలాయ్ కర్మాగారం ఫ్రాను కున్నది.

ఈ సంవత్సరాంతానికి సిమెంటు కర్మాగార పనిక సిద్ధమవుతుంది అ ప్రతినిధి అన్నారు.

ఈ సంవత్సరాంతం లోపున మారీ తిరుపతి అధ్యక్షులు శ్రీ మొరార్జీతో చైనా పర్యటన చేస్తారని కనబడినా శాస్త్రాసంస్థ ప్రకటించింది.

కామన్వెల్తుప్రధానుల సమావేశంనుండి ద. రొడీషియా వెలి

కాలిస్బరీ, జూన్ 6

కచ్చే మాసం లండనులో జరుగనున్న కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి తమకు ఆహ్వానం ఉండదని దక్షిణరొడీషియా ప్రధాని ఇయాన్ స్మిత్ నేడు తెలిపాడు. దక్షిణ రొడీషియాలో ప్రస్తుతమున్నది శ్వేత జాత్యహంకార ప్రభుత్వం కాబట్టి కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి దానిని ఆహ్వానించ కూడదని బ్రిటిష్ ప్రభుత్వానికి ఇదివరకే తెలియజేశాయి. భారత దేశం మొదలయిన వాటి ఒత్తిడి వలితంగా కామన్వెల్తు ప్రధానుల సమావేశంనుండి దక్షిణాఫ్రికా ఇదివరకే వెలివేశారు.

ఆసియా దేశంగా సోవియట్ స్థానం

ఇజ్వెస్తియా పునరుద్ఘాటన

మాస్కో, జూన్ 6

సోవియట్ ఒక ఆసియాదేశంకూడా అని 'ఇజ్వెస్తియా' పత్రిక ఈనాడు మరొకసారి వాక్కు చెప్పింది. సోవియట్ ఆసియాదేశం కాదనీ, అందుచేత ఆసియా - ఆఫ్రికా దేశాల మహాసభలలో పాల్గొనే హక్కు దానికి లేదనీ చైనా నాయకులు చేస్తూన్న వాదన జాతివ్యేష దృక్పథంతో కూడినదనీ అందించింది.

ఉష్ణోగ్రత

విజయవాడ జూన్ 7

నేడు విజయవాడలో గరిష్ట ఉష్ణోగ్రత 114 డిగ్రీలు ఉన్నది.

భారత-పాకిస్తాన్‌ల మధ్య సత్సంబంధాలు

నెలకొనాలని ఆకాంక్షిస్తూ శ్రీ శాస్త్రికి అయూబ్ ఖాన్ లేఖ

న్యూఢిల్లీ, జూన్ 6

నెహ్రూ వారసుడుగా శ్రీ లాల్‌బహదూర్ ఎన్నిక కావడం భారత పాకిస్తాన్ సంబంధాలకు శుభసూచనగా భావిస్తున్నానని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అన్నారు.

శ్రీ శాస్త్రికి అధ్యక్షుడు అయూబ్ శుభాకాంక్షలు తెలుపుతూ రాసిన లేఖలో యిలా వుంది:

"దేశం మీమీదవుంచిన భారం నిజంగా చాలా బరువైంది. కాని మీరు ఆ బాధ్యతను గతంలో మీకు అప్పగించబడిన గురుతర బాధ్యతలను నిర్వహించినట్లే శక్తి సామర్థ్యాలతో నిర్వహించగలరని నాకు నమ్మకం వుంది.

"మీ యెన్నిక భారత పాకిస్తాన్ సంబంధాలకు శుభసూచన అని నేను భావిస్తున్నాను జూన్ ఒకటవ తేదీన నేను మా దేశానికి ఇచ్చిన ఉపన్యాసాన్ని మీరు చూసినారో లేదో మన పరస్పర సంబంధాలు మెరుగుకావడం నా కెంతయిష్టమో మీకూ అంత యిష్టమని అనిస్తున్నాను. సద్భావమూ, సద్బుద్ధులూవుంటే, గత 17 సంవత్సరాలుగా భారత పాకిస్తాన్ సంబంధాలను పీడించిన కారణాలను తొలగించడం సాధ్యంకాకుండా పోదు. నా దృష్టిలో మన ఉపఖండచరిత్రకు మనం చేయగల గొప్పసేవ అది. విశ్వానికి ప్రసంచచరిత్రకు చేయగల గొప్పసేవ అది."

ఈ లేఖ శ్రీ శాస్త్రికి పాకిస్తాన్ హైకమిషనర్ అర్షద్ హుస్సేన్ నిన్న అందించినారు.

లావోస్‌పై పోలెండ్ సూచనకు ఆమోదం

రష్యాకు బ్రిటన్ వర్తమానం

లండన్, జూన్ 6

లావోస్ సమస్యపై సోవియట్, బ్రిటన్, భారత, పోలెండు, కెనడా, లావోస్‌లోని మూడు పార్టీల ప్రతినిధులూ కలిసి ముందుగా సమావేశం కావాలని పోలెండు చేసిన ప్రతిపాదనను తాము ఆమోదిస్తున్నామని బ్రిటిష్ ప్రభుత్వం నేడు సోవియట్ ప్రభుత్వానికి తెలియజేసిందని బ్రిటిష్ విదేశాంగశాఖ అధికారి పత్రికల వారికి తెలియజేశారు.

అయితే, ఈ సమావేశానికి రావలసిందిగా పంపే ఆహ్వానంలోని పదజాలాన్ని గురించి బ్రిటిష్, సోవియట్ ప్రభుత్వాలమధ్య ముందుగా అంగీకారం కుదరాలని ఇందుకు వరకు పెట్టామనికూడా ఆయన తెలిపాడు.

ప్రభుత్వ నిర్ణయాన్ని మాస్కోలోని బ్రిటిష్ రాయబారి సోవియట్ విదేశాంగశాఖకు తెలియజేశారన్నారు.

పోలెండు ప్రతిపాదనను సోవియట్ ప్రభుత్వం అంగీకరించిందనీ, ఈ సమావేశం చాలా త్వరగా, స్విట్జర్లాండులో జరగాలనికూడా ప్రతిపాదించిందనీ, 'టాస్' వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

భారత ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 6

పోలెండు సూచనకు భారత ప్రభుత్వం ఒక సవరణ ప్రతిపాదించిందని ఇక్కడ వెల్లడయింది. లావోస్‌లోని మూడు పక్షాల ప్రతినిధులూ కాకుండా, తటస్థపక్ష నాయకుడూ ప్రధానీ అయిన సౌవన్నఫూమా నాయకత్వం కింద పాథెట్‌లావో, మితవాద పక్షాల ప్రతినిధులుగల ఒకే ఒక ప్రతినిధివర్గం ఈ సమావేశంలో పాల్గొనాలనీ, అయితే ప్రతి నిధి వర్గంలోని మూడు పక్షాలవారికీ సరి సమాన హక్కులూ, సాత్రా ఉండాలనీ, భారత ప్రభుత్వ సవరణ.

ఈ సవరణపై పోలెండు ప్రభుత్వంనుండి జవాబు ఇంకవరకు అందలేదు.

కీలక స్థావరంపై పాథెట్‌లావో ముట్టడి

వియంతియానె, జూన్ 6

లావోస్‌లో జార్స్ మైదానానికి ఉత్తరాన దాల కీలక స్థానమైన పాకాట్‌కుకొండపై పాథెట్‌లావో ముట్టడి సాగుతూంది. ఈ ముట్టడి నిన్న ప్రారంభమయింది.

లావోస్‌లో అమెరికా గూఢచారి విమానం కూల్చివేత

వాషింగ్టన్, జూన్ 6

అమెరికా గూఢచార జెట్ విమానాన్ని ఒకదానిని లావోస్‌లో పాథెట్‌లావోసైనిక దళాలు కూల్చి వేశాయని అమెరికా విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

విమానచోదకుడు పెరాషూట్ సహాయంతో క్రిందకి దూకాడనీ, అతనికోసం వెతుకుతున్నారనీ ఆ ప్రకటన తెలియచేసింది.

పాథెట్‌లావో సైన్యాల ఆధీనంలోవున్న జార్స్‌మైదానంపై అమెరికా వైమానిక గూఢచారి చర్యలనివిషయంలో ఇంకా ఎటువంటి చర్యలు తీసుకోవాలనే విషయంలో అమెరికా లావోస్‌ప్రభుత్వంతో చర్చలు జరుపుతుందని వారన్నారు.

ద. వియత్నామ్‌లో ప్రజాసేనల విజయాలు

పెకింగ్, జూన్ 6

దక్షిణవియత్నాంలోని నైరతి మండలంలో ప్రజా విముక్తి సైనికదళాలు ఈ పిడాది మొదటి నాలుగు మాసాల్లో 15 వేల మంది శత్రుసైనికులను హతమార్చారనీ, వీరిలో 98 మంది అమెరికా వారని "విముక్త దక్షిణవియత్నాం వార్తాసంస్థ' ప్రకటించిన వార్తను 'నవచైనా వార్తాసంస్థ' నేడు ప్రసారం చేసింది.

ఏప్రిల్ మాసంలో పదమూడుతండల సాయుధ సంపర్కణలు జరిగాయనీ, మార్చిలో జరిగిన పోరాటాలకన్నా ఇవి ఆరురెట్లు ఎక్కువనీ ఈ వార్తాసంస్థ వివరించింది. ఆ ఒక్క మాసంలోనే అరవై మ్యుగురు అమెరికా సైనికులతోసహా 4720 మంది శత్రుసైనికులు హతులయ్యారన్నది.

ఈ మొదటి నాలుగుమాసాల్లోనూ 84 శత్రు బుదులు ధ్వంసమయాయనీ, 85 శత్రు నావలను ముంచివేయడమూ, 40 పాయుధ శకటాలను ధ్వంసం చేయడమూ జరిగిందనీ వివరించింది. దాల ఎక్కువ మందుగుండు సామగ్రీ, తొమ్మిదివందల ఆయుధాలు ప్రజాసైనికదళాలకు పశమయిందన్నది.

సెలవు

కీ. శే. నెహ్రూ అస్థి నిమజ్జన కార్యక్రమం జరిగే ఈ నెల 8 వ తేదీన విశాలాంధ్ర కార్యాలయానికి సెలవు కనుక 8 వ తేదీ పత్రిక వెలువడదు పునర్దర్శనం ఈ నెల 10 వ తేదీన.

మేనేజరు
విశాలాంధ్ర

ముఖ్యమంత్రుల సమావేశం

ఆహార ధాన్యాల ధరల స్థిరీకరణ గురించి చర్చించడానికే

న్యూఢిల్లీ, జూన్ 6

ఆహార ధాన్యాల ధరలను అదుపులో వుంచడానికి తీసుకోవలసిన చర్యలను రూపొందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం త్వరలో జరుగుతుందని ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. ఆర్. భగత్ నేడు రాజ్యసభలో చెప్పారు.

అగ్రోక్రియేషన్ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు ఆహార ధాన్యం ధరల పెరుగుదల పట్ల తమ ఆందోళనను వ్యక్తం చేయటం సమంజసమేనని ఆయన అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా ఆందోళన చెందుతున్నదనీ, ఏ విధానాన్ని రూపొందించినా అ విధానాన్ని పూర్తిగా అమలు జరపవలసి వుంటుందనీ అన్నారు.

గుత్తకం పెంపేలవల్ల ప్రభుత్వం పాలి వేత వైఖరిని కొనసాగిస్తున్నదనీ, కాంగ్రెస్, స్వతంత్ర, కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టుపార్టీల సభ్యులు విమర్శించారు

ప్రొఫెసర్ రత్నస్వామి (స్వతంత్ర) మాట్లాడుతూ, దేశంలో గుత్త పెట్టుబడిదార్లు వున్నారనే విషయం నగ్నసత్యం అనీ వారిపై ప్రత్యక్ష చర్య తీసుకోవాలనీ అన్నారు.

శ్రీ బి. కె. గుప్తా (కాంగ్రెస్): గుత్త పెట్టుబడి సంస్థలపై విచారణ కమిటీ ఆరు నెలల్లో తన మధ్యంతర వివేదిక తయారు చేసేటట్లు చూడాలి ఈకమిషన్ వివేదికకోసం కూర్చునేకంటే, తగు చర్యలు తీసుకోడానికి ప్రభుత్వంవద్ద కావలసిన సమాచారం వుంది.

ఏ మేరకు గుత్తాధిపతుల చేతిలో సంపద కేంద్రీకరణ జరిగిందో ఖచ్చితంగా చెప్పడానికి అవసరమయిన పూర్తి సమాచారం లేదని మహలనోబిస్ కమిటీ చెప్పిందని భగత్ అన్నారు. గుత్త పెట్టుబడి సంస్థలపైనా విచారణ జరిపే కమిషన్, ఏ మేరకు సంపద కేంద్రీకరణ జరిగిందో అనే విషయంతో పాటు, ఆ చెడును అరికట్టడానికి అవసరమయిన చట్టాన్నికూడా రూపొందించుతుందని ఆయన అన్నారు. ఈ పనంతా 8 నెలల్లో జరగటం అసాధ్యమని తెలియచేశారు. గుత్త పెట్టుబడి దారులను బలహీనపరచి, దేశంలో సోషలిస్టు సమాజాన్ని ఏర్పరచాలని ప్రభుత్వం ఆతురత చెందుతున్నదని అన్నారు.

అయినింకా ఇలా అన్నారు

సహకారఒప్పందాలద్వారా, భారతప్రభుత్వం విదేశీ,స్వదేశీ గుత్తపెట్టుబడిదార్లకు ప్రోత్సాహం ఇస్తున్నదని శ్రీ భూపేష్‌గుప్త అన్నారు. ఆయన ప్రస్తావించిన కాకా, బిర్లా కంపెనీలను గురించిమాట్లాడటం ఇప్పుడు సమంజసంకాదనుకుంటున్నాను విదేశీద్రవ్యం, విదేశాలసాంకేతిక సహాయం కావలసినచోటే ప్రయోజనకరంగా పనిచేస్తుంది. సహకార ఒప్పందాలకు పిలుకల్గిస్తున్నాం జాతి ప్రయోజనాలు ప్రభుత్వ విధానాన్ని రూపొందించటంలో ప్రధాన పాత్ర వహిస్తాయి.

జపాన్‌లో సుకర్నో

టోకియో, జూన్ 7

ఈ వారంలో టోకియోలో జరుగనున్న మలయేషియా అగ్రనాయక సమావేశంలో పాల్గొనేటందుకు ఇండొనేషియా అధ్యక్షులు సుకర్నో నేడు విమానంలో ఇక్కడకు వచ్చారు.

ఆయనవెంట విదేశాంగ మంత్రి సుబాంద్రియో, సుకర్నోకొండకు ప్రధానోద్యోగులూ వున్నారు.

విశాలాంధ్ర

అయూబ్ ఖాన్ ఆతురత?

పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని అభినందించుతూ పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ శేష్రావాడు దానిలో పాక్ నియంత తాను జూన్ ఒకటవ తేదీన పాక్ ప్రజల కిచ్చిన సందేశంలోని హంకారను పునరుల్లేఖించుతూ "ఇండియా-పాకిస్తాన్ సంబంధాలను మెరుగుపరచాలనే లక్ష్యం నా హృదయానికి ఎంత సన్నిహితంగా వుందో మీ హృదయానికి అంత దగ్గరగా వుందని ఆశించుచున్నా"నని చెప్పుకున్నారు "గత 17సంవత్సరాలుగా ఇండియా-పాక్ సంబంధాలను కొరకరానికొయ్యగా తయారు చేసిన కారణాలను తొలగించడానికి తగిన పట్టుదలతో, సహృద్భావంతో కృషి చేస్తే మనకు సాధ్యమేనని భావించుకున్నానని" కూడా అభిప్రాయం వెల్లడించారు.

లండన్‌లో జరుగనున్న కామన్‌వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశానికి వెళ్ళినపుడు అయూబ్ ఖాన్‌తో కలిసి చర్చించి, "ఆయన ధోరణిని తెలుసుకుంటానని" శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కాంగ్రెసుపార్టీ సమావేశంలో చెప్పారు. షేక్ అబ్దుల్లా ఢిల్లీలో మాట్లాడుతూ లండన్ నుంచి తిరిగి వచ్చాక ఉభయ దేశాల నాయకులు "కాశ్మీర్ తదితర సమస్యలను చర్చించడానికి" ఢిల్లీలో సమావేశమవుతారనే ఆశను వెల్లడించారు.

ఇరుగు పొరుగు దేశాలయిన భారత దేశం, పాకిస్తాన్ మధ్య స్నేహ సంబంధాలు పెంపొందాలని ప్రజాస్వామ్య వాదులంతా కోరుతుంటారు. స్వాతంత్ర్య పోరాటంలో ఉభయ ప్రజలు అశేష త్యాగాలు చేశారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు పాత పద్ధతిలో భారత దేశాన్ని బలప్రయోగానికి అణచివుంచడం సాధ్యం కాదని నిరూపించారు కాని తిరా బ్రిటిషువాళ్లను పొగనంపే స్వాతంత్ర్య సముపార్జన సమయం వచ్చేటప్పటికి సామ్రాజ్యవాదులు మతవిభేదాలను రెచ్చగొట్టారు. భారత ఉపఖండాన్ని ఖండించారు. వారు పెట్టిపోయిన తంపుల ఫలితంగానే భారత-పాకిస్తాన్ సంబంధాలు కొరకరానికొయ్యగా తయారైనాయి.

కాశ్మీర్ తగాదాకూడ బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తగిల్చినదే. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న కాశ్మీర్ జాతీయమహాసభ నాయకులు ఆరోజుల్లో షేక్ అబ్దుల్లాతోసహా ఇండియన్ యూనియన్‌లో భాగంగా కాశ్మీరు వుండాలని కోరారు. కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణయసభ అలా తీర్మానించింది.

కాని పాకిస్తాన్ పాలకవర్గమూ, ఆంగ్లో - అమెరికన్ సామ్రాజ్యవాదులూ పైనిర్దేశించిన్నిభారతు చేయడంలేదు. ముస్లిం మతస్థులు మెజారిటీగా వున్నారు కాబట్టి కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు కట్టబెట్టాలని వాదించుతూ వచ్చారు.

దురాక్రమణ ద్వారా కాశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించి కూర్చుంది. బలాన నిర్ణయించినా వైదొలగడానికి తృణీకరించింది.

భారత వకిహద్దుపై చైనా సాయుధదాడి అనంతరం ఆంగ్లో - అమెరికన్ సామ్రాజ్యవాదులు భారత ప్రభుత్వాన్ని మరింత ఒత్తిడి చేయసాగారు. భారత దేశంపై కక్ష సాధించేందుకు చైనాతో పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడిక చేసుకుంది. చైనా - భారత దేశాల మధ్య తగాదా సమస్యగా వున్న కొంత ప్రాంతాన్ని అయూబ్ ప్రభుత్వం చైనాకు యిచ్చివేసింది. ఇన్ని జరిగినా కాశ్మీర్‌లో మరి కొంత భాగాన్ని పాకిస్తాన్‌కు యిచ్చివేయాలని సామ్రాజ్యవాదులు కుంతనాలు సాగించారు. కాని వారి కుట్రలేవీ యింతవరకు ఫలించలేదు.

పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాక ప్రజలపై హింసాకాండ యింకా సాగుతూనేవుంది. ఈ సంవత్సరం మార్చు పాకిస్తాన్ నుంచి 4 లక్షలకు పైగా కాందిశీకులు భారతదేశానికి వచ్చారు. ఇదొక పెద్ద కెడదగా తయారయిందన్న విషయం ప్రజలందరూ ఎరిగిందే. పాకిస్తాన్ అనుసరించిన మతవిద్వేష విధానమే దీనికి కారణం.

పాక్ నియంత అయూబ్ ఖాన్ వైఖరితో నిజమైన మార్పు వుంటే ప్రజాస్వామ్యవాదులంతా సంతోషించుతారు. అలాగాక సామ్రాజ్యవాదుల మద్దతుతో కొత్త ప్రధానిపై ఒత్తిడి చేయించి, తమ అభిప్రాయాలను నెరవేర్చుకోవాలని ఆశించితేమాత్రం భారత ప్రజలంతా అయూబ్ యెత్తుగడలను తీవ్రంగా ప్రతిఘటించుతారు.

అందుచేత పాకిస్తాన్ నాయకులతో పరిప్రదింపులలో భారత సర్వం సహాధికారానికి, లౌకిక రాజ్యాంగానికి విరుద్ధమైన సూచనలకు ఏమాత్రం తావు యివ్వరాదని ప్రజాస్వామ్యవాదులంతా కోరుతారు. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈ విషయాలను దృష్టిలో వుంచుకుంటారని ఆశించుతాం. పాకిస్తాన్ భారతదేశాలమధ్య జరిగే సంప్రదింపులలో సామ్రాజ్యవాదుల కోట్యానికి ఎలాంటి ఆస్కారం యివ్వరాదని హెచ్చరించుతున్నాం. అలాంటి అవకాశమే లభించితే తమ యుద్ధకూటాలలో వత్యత్వం కలిగివున్న పాకిస్తాన్ ప్రభుత్వానికి సామ్రాజ్యవాదుల మద్దతు వుండగలదనే సత్యాన్ని మరువరాదని గుర్తు చేస్తున్నాం.

ధరల పెరుగుదలపట్ల ఆందోళన

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉప సంఘం

న్యూఢిల్లీ, జూన్ 8

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఉపసంఘం నేడు రెండుగంటలపాటు సమావేశమై ధరల పెరుగుదల సమస్యను చర్చించింది. చర్చలింకా ముగియలేదు.

ఈ సమస్యను మరింత వివరంగా చర్చించేటందుకు యీ కమిటీ తిరిగి 11, 12, 13 తేదీలలో సమావేశమౌతుంది.

నేటి సమావేశం చర్చలో పాల్గొన్న కొందరు సభ్యులు దేశంలో వివిధ వస్తువుల ధరల నిరాటంక పెరుగుదలవల్ల తమ తీవ్ర ఆందోళనను వెల్లడించినట్లు తెలిసింది.

గత మాసంలో దాదాపు ధరలు సూచి ఒకే సారి, త్రికరం సంవత్సరం కంటే 8½ శాతం పెరిగిన పరిస్థితిని గూడా కొందరు సభ్యులు ప్రస్తావించారు.

ఈ సమావేశంలో ప్రధాని శ్రీ గుల్జారీలాల్ నందా, కార్మికశాఖ మంత్రి శ్రీ సంజీవయ్య, ఆహారశాఖ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ మరో ఇద్దరు ఉపమంత్రులు గూడా పాల్గొన్నారు.

భారత సైనిక అవసరాలకు అమెరికా గ్రాంట్లు

రక్షణ మంత్రి అమెరికా పర్యటనపై ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 8

1965 ఆర్థిక సంవత్సరంలో సైనిక అవసరాలకోసం భారత దేశానికి అమెరికా యిచ్చే గ్రాంటులనుగురించి పొరపాటుఅవ్వడం జరిగినట్లు రక్షణమంత్రి శ్రీ చవాన్ అమెరికా పర్యటన గురించి నేడు వెలువడిన అధికార ప్రకటనలో తెలియజేయబడింది.

ఈ ఒప్పందాన్ని అమెరికా కాంగ్రెస్ చట్టబద్ధం చేయాల్సివుంటుంది.

సహాయం యింకుమించుగా పూర్వపు స్థాయిలోనే కొనసాగుతుంది. పర్వత ప్రాంతాల సైనికదళాలు, విమాన రక్షణకు సంబంధించిన వాణిజ్య సారథి సామాగ్రి, రవాణా విమానాలు, రోడ్ల నిర్మాణ పరికరాలు మొదలైన సైనికావసరాలకు యీ సహాయం లభిస్తుంది.

పైన చెప్పిన సామాగ్రిలో కొన్నిటిని వెంటనే కొనుగోలు చేసేందుకు వీలుగా యీ గ్రాంటులో ఒక భాగాన్ని అమెరికా పరిగణన ఆర్థిక సంవత్సరంలోనే విడుదల చేయడానికి సమ్మతించింది.

మన దేశంలోని కొన్ని ఆయుధ కర్మాగారాలను ఆధునికీకరించేటందుకుకూడా యీ గ్రాంటులో కొంత మొత్తం వినియోగపడ్తుంది.

ఇదేగాక, వచ్చే సంవత్సరం మరికొన్ని సైనిక పరికరాలను కొనేందుకై వీలుకల్పించాలని కుంటున్నామని, అమెరికా రక్షణశాఖ మంత్రి మెక్ నమారా శ్రీ చవాన్‌కు తెలిపారు.

పెట్రో - కెమికల్ కర్మాగారం నిర్మాణార్థం జపాన్‌తో చర్చలు

టోకియో, జూన్ 8

రాజస్థాన్‌లో పెట్రోల్ కెమికల్ కర్మాగారం నిర్మాణార్థం భారతీయ పారిశ్రామిక సంస్థలకు, జపాన్‌కు మధ్య సంప్రదింపులు ఇంకా కొనసాగుతున్నాయి.

ఢిల్లీ క్లాత్ అండ్ జనరల్ మిల్స్ కంపెనీతో కామ సూత్రప్రాయంగా ఒక అంగీకారానికి వచ్చినట్లు ఇక్కడొక ప్రముఖ వ్యాపారసంస్థ వారు తెలిపారు.

మొట్టమొదటిసారిగా భారత దేశంలో నిర్మించే తుఫ్యాక్టరీకి సుమారు రు. 40 కోట్లు ఖర్చవుతుంది.

నిర్మాణ బాధ్యతతోపాటు, ఈ ఫ్యాక్టరీ కవసరమయిన యంత్రాలను కూడా జపాన్ సప్లయి చేయాలి.

జాతి వివక్షపై భద్రతా సంఘం చర్చ

సోమవారం ప్రారంభం

న్యూయార్క్, జూన్ 8

దక్షిణాఫ్రికా జాతివివక్ష విధానం గురించి పరిశీలించడానికి భద్రతా సంఘం సోమవారం సమావేశమవుతుందని నే డిక్కడ అధికారిత్యా ఒక ప్రకటన వెలువడింది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వ తీరుతెన్నులు వ్యతిరేకంగా పని చేస్తున్నారని ఆరోపణ చేసి శిక్షలు విధించిన పైలీల వల్ల దాక్షిణ్యం ప్రదర్శించమని భద్రతాసంఘం కోరవచ్చునని తెలుస్తున్నది.

ఈ ప్రతిపాదనను మెరాకో ప్రతినిధి చేస్తారని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

దక్షిణ కొరియాలో ఉద్ధృతంగా అరెస్టులు

100 మంది రాజకీయ నాయకులు, 20 మంది పాత్రికేయుల ఖైదు

సియోల్, జూన్ 8

నుమారు ఒకవంద మంది రాజకీయ పార్టీల కార్యకర్తల్ని, కొంతమంది విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల్ని, పాత్రికేయుల్ని దక్షిణ కొరియా ప్రభుత్వంఅరెస్టు చేసింది

మొన్న బుధవారం సైనిక శాసనం విధించిన తర్వాత, ఈ అరెస్టులు ప్రారంభమయినాయి.

ప్రదర్శనలను ప్రోత్సహించారని, వార్తలు ప్రచురించడంలో పక్షపాతంతో వ్యవహరించారనే సాకుతో 20 మంది పాత్రికేయుల్ని ప్రభుత్వం అరెస్టుచేసింది.

మత సంబంధమయిన సమావేశాలను విశాద యాత్రలనుకూడా నేటి నుంచి ప్రభుత్వం నిషేధించింది. సోమవారంనుండి.

అంతగొంది తనానికి పాల్పడిన 50 మంది ఉన్నతోద్యోగులపై సత్వర చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది.

దక్షిణ తీరంలో నేడు కూడా విద్యార్థులు సైనిక శాసనాన్ని ధిక్కరించి ప్రదర్శనలు జరిపారు.

డెమాక్రటిక్ పార్టీ కార్యవర్గానికి పలువురు రాజీనామా

అధికార డెమాక్రటిక్‌పార్టీ కార్యవర్గానికి 14 మంది సభ్యులు నేడు రాజీనామా చేశారు. మరో 5 గురు పార్లమెంటు సభ్యులు కూడా రాజీనామాలు యిచ్చారు.

పార్టీ అధ్యక్షుడు జాంగ్‌మిన్‌కి వైఖరికి విరసవగా తాము రాజీనామాలు ఇస్తున్నామని వారన్నారు.

నెహ్రూపై లోహియా విమర్శకు ఖండన

పాట్నా, జూన్ 8

అవహర్లాల్ నెహ్రూనూ, ఆయన పాటించిన విదేశీయులను చురకనచేస్తూ ఐ టి కల అమెరికాలో డాక్టర్ రామమనోహర్ లోహియా చేసిన వ్యాఖ్యను విరవించుతూ బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు సోషలిస్టు ఫోరమ్ కన్వీనర్ శ్రీ శివ్ యస్. పాండేయ్ ఒక ప్రకటన చేశారు.

లోహియా పాగిస్తున్న నెహ్రూ వ్యతిరేక దాడి దేశభక్తుడైన ప్రతి ఒక్క భారతీయునికి దిగ్భ్రమకలిగించింది.

భారత స్వాతంత్ర్యయోధుడు, ప్రముఖ శాంతికోపం, సోషలిజంకోసం కృషిచేసిన మహానాయకుడు గతించినందుకు మానవజాతి అంతా శోకించుతున్న సమయంలో లోహియా ప్రవర్తన అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది అని ఆయనన్నారు.

నెహ్రూ వ్యతిరేక ప్రచారంకోసం లోహియాను విదేశాలకు భారత ప్రభుత్వం వెళ్లనీయరాదని ఆయనన్నారు.

నెహ్రూ చనిపోయిన తరువాత అయనను డాక్టర్ లోహియానిందించినందుకు సోషలిస్టు పార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీ దేశవ్యాప్తంగా క్షమాపణ చెప్పుకోవలసివుంటుందని ఆయన న్నారు.

పంజాబ్ రాష్ట్రంలో న్యాయ, పరిపాలనా శాఖలను వేరుచేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ చెప్పారు.

బంగారం-కంట్రోల్ ఉత్తరువు:

లక్ష్యాలు సిద్ధించకపోయినా ఆర్థిక శ్రేయస్సు దృష్ట్యా అవసరమట:

ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ భగత్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 8

బంగారం కంట్రోలు విషయమై ఉభయ పార్లమెంటు సభ్యుల సంయుక్త కమిటీకి నివేదిస్తూ రాజ్యసభ నేడొక అధికార తీర్మానాన్ని ఆమోదించింది.

అటు నిమ్నట రాజ్యసభ నిరవధికంగా వాయిదా వేయబడింది.

ఈ తీర్మానంపై నేడు కొద్దిపేపు మాత్రమే చర్చజరిగింది అయితే చర్చలో పాల్గొన్న సభ్యులందరూ, బంగారం కంట్రోలు ఉత్తరువు దొంగబంగారం చేరవేతను ఆరికట్టడం, బంగారం ధరను తగ్గించడం అన్న తన రెండు లక్ష్యాలనూ సాధించడంలో పంచూర్ణంగా విఫలమయ్యిందని విమర్శించారు.

చర్చకు ఆర్థికశాఖ ఉపమంత్రి సమాధానమిస్తూ, బంగారం కంట్రోలు ఉత్తరువు అమలు జరపబడిన నాటినుంచి, దొంగబంగారం చేరవేత పూర్తిగా నిరోధింపబడకపోయినా, బంగారం ధరలు తగినంతగా తగ్గకపోయినా, దేశ ఆర్థిక శ్రేయస్సు దృష్ట్యా ఈ శాసనం సంపూర్తిగా అవసరమని చెప్పారు.

అయినా ఈ ఉత్తరువు వల్ల దేశంలో బంగారం ధర క్రమేణ తగ్గుతూ వస్తోందని ఇది పాక్షికంగా విజయమేనని శ్రీ భగత్ పేర్కొన్నారు. ఈ ఉత్తరువు అమలు జరపబడిన నాటినుంచి దాదాపు పలలై మూరుకోట్ల రూపాయల విలువ గల సువర్ణ బంగారం జప్తుచేయబడిందని ఆయన అన్నారు.

సంస్థానాధీశుల వద్ద నుంచి గుప్త బంగారాన్ని స్వాధీనం చేసుకోవాలన్న శ్రీ జూపేష్ గుప్త సూచనను ప్రస్తావించి, ప్రైవేట్ వ్యక్తుల వద్దగల బంగారాన్ని స్వాధీనం చేసుకొనడం మన తాత్విక విధానం కాదని శ్రీ భగత్ అన్నారు.

సర్జకారులకు అప్పులివ్వడానికిగాను ప్రభుత్వము ఇప్పటివరకు మూడున్నరకోట్ల రూపాయలు ప్రత్యేకించిందని, ఇందు నిమిత్తం మరి కొంత హెచ్చునిధులు కేటాయింపబడగలవని ఆయన అన్నారు.

అస్థి నిమజ్జనం

(1 వ పేజీ తరువాయి)

శ్రీ వై. బి చవాన్ ప్రధానిగా ఎన్నికైన శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ఉన్నారు

సరిగ్గా 8-25 గంటలకు శ్రీ నెహ్రూ మనమలు రాజీవ్, సంజయులు ఇద్దరు సోపానాలపై ఉన్న చితాభస్మ కలశాన్ని ఇరువేపులా ఎత్తి, నెహ్రూభవనం మధ్యహాలుకు తీసుకొనివచ్చి, అక్కడనుండి సింహద్వారానికి తెచ్చారు.

అక్కడ గులాబీ రేకులతో కప్పిన శకటపు శకటం సిద్ధం చేసివుంచారు.

ఎడుదుగా వున్న పైనికవటాలం వందనం స్వీకరిస్తుండగా రాజీవ్, సంజయులు శకట మెక్కి చితాభస్మ కలశాన్ని శకటోపరితలంపై ఉంచారు.

ఆ తరువాత శకట్నిశకటం మెల్లగా తీన్ మూర్తి మార్గం, విజయచౌక్ రాజపథం, జనపథం, కన్నాట్‌ప్లేస్‌మార్గంగా న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌వైపు సాగింది. మార్గానికిరువై పులవైపు పిల్లలుబారులుతీరి నిల్చున్నారు వేలాదిపురుషులూ, స్త్రీలూ, బాలబాలికలూ వీధుల కిరువైపుల నిల్చొని చితాభస్మ కలశాన్ని తుదిసారిగా దర్శనం చేసుకొన్నారు.

శకట్నిశకటానికి ముందు పైనిక, నావిక, విమాన బలాల అధికారులు కూర్చొన్న వాన్ వుంది, ఊరేగింపు అగ్రభాగంలో రక్షక బృందం దళాధిపతి బ్రిగేడియర్ కేదయాన్ సింగ్ కూర్చొన్న జీప్ వుంది.

నెహ్రూభవనం కాంపౌండు గేటువరకు ప్రధానమంత్రి భవనంనిల్చింది. వారి కుటుంబ సభ్యులు ఊరేగింపువెంట వున్నారు. విమానదళ వాయిద్య బృందం "అడవి పువ్వులు" అనే శోకగీతిక ఆలపించింది.

చితాభస్మ కలశమున్న శకట్నిశకటం వెనుక భాగంలో శ్రీమతి ఇందిరాగాంధీ, నెహ్రూ కుటుంబంలోని ఇతరులూ, ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుసేన్, ప్రస్తుత ప్రధాని గుల్జారీలాల్‌నందా, కాబోవు ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, లోక్‌సభస్పీకరు హుకుంసింగ్, కాబినెట్‌మంత్రులు మొదలగు వారున్న కారులు వెళ్లాయి.

ఈ కారులకు ముందు భాగాలలో 33మంది, వెనుకభాగంలో 33 మంది పైనికులు వున్నారు.

విజయచౌక్, రాజపథాలలో చేరిన ప్రజాసందోహం దుఃఖావేశాన్ని నిగ్రహించుకొని, చితాభస్మ కలశానికి భక్తాంజలి సమర్పించారు. దారిపొడుగునా ఇరువైపుల పులవున్న పేడలనుండి ప్రజలు కలశంపై పుష్పవర్షం కురిపించారు.

జనపథం, కన్నాట్ సర్కస్ కూడలివద్దకు ఊరేగింపు రాగానే, శకట్నిశకటంముందునా, వెనుకాలున్నవారంతా తమ వాహనాలు దిగారు, ఉపరాష్ట్రపతి, సాయుధబలాల మూడుశాఖల అధిపతులు హుకుంసింగ్, మంత్రులు శకట్నిశకటంవెంట ప్లాట్‌ఫారంకు నడచి వెళ్ళారు.

అప్పటికే చితాభస్మ కలశం తుదినందర్శనానికై న్యూఢిల్లీ రైలు స్టేషన్ వెలుపల వేలాది ప్రజలు వేచివున్నారు.

కలశాన్ని తీసుకువెళ్ళే రైలు బయలుదేరటానికి అరగంటముందే రాష్ట్రపతి రాధాకృష్ణన్ స్టేషనుకు వచ్చారు.

ఊరేగింపు ప్లాట్‌ఫారం చేరగానే ఊరేగింపు వెంటవున్న రక్షకదళబృందం వందనం చేసింది. అక్కడ వేచివున్న పైనిక, నావిక, వైమానిక దళాలు పైనిక వందనం చేశాయి.

రాజీవ్, సంజయ్‌లు ఇద్దరూ శకట్నిశకటంపై నున్న కలశాన్ని ఇరు చేతులా పట్టుకొని రైలువద్దకు తీసుకొని వెళ్ళారు.

రైలులో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన తెల్లని బోగీలో అమర్చిన పీఠంపై కలశాన్ని ఉంచారు. బోగీకి ఇరువైపుల చిన్నని త్రివర్ణ పతాకాలు ఎగురుతూ ఉన్నాయి.

కలశం వుంచిన పెట్టెను మల్లెపూలతోను, రంగురంగుల పూలతోను అలంకరించారు.

రైలు చివరనున్న పెట్టెలో కొందరు స్త్రీలు మహాత్ముడు ప్రతిపాదించిన "రఘుపతిరాఘవ రాజారాం" గీతాన్ని పాడుతున్నారు.

పీఠంపై చితాభస్మ కలశాన్ని ఉంచినతరువాత, రాష్ట్రపతి, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ కామరాజ్, రాయబారులు, ఘనా న్యాయ మంత్రి ఓబోరీఅట్టా, మొదలగువారు వరుసగా వచ్చి కలశానికి భక్త్యాంజలి సమర్పించారు.

రైలు బయలు దేరగానే స్టేషన్‌బయట బయట నిల్చొనివున్న వేలాది ప్రజాసైకరం చేతులు జోడించి, "జవహర్‌లాల్ నెహ్రూ అమర్‌రహే, భారత్ మాతకీ జై" అనే నినాదాలు చేశారు.

ప్రజలు రైల్వేస్టేషన్ వద్దకు ఉదయం నుండి రావటం ప్రారంభించారు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, రాయబారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ పౌరులు, ఉన్నత పౌరసైనికాధికారులు-వీరిని మాత్రమే ప్లాట్‌ఫారంపైకి రావటానికి అనుమతించారు.

రైలు అల్లాదాద్‌కు రేపు ఉదయం అయిదు గంటలకు చేరుతుంది. దోవన అనేక స్టేషన్లలో ఆ రైలు ఆగుతుంది.

శ్రీ చావన్‌కు చితాభస్మం అప్పగింత

ఈ నెల 6వ తేదీ ఉదయం నెహ్రూ చితాభస్మాన్ని రక్షణమంత్రి శ్రీ వై బి చవాన్, నెహ్రూ మనమలు రాజీవ్, సంజయులు అప్పగించారు.

చితాభస్మంలో కొంత భాగాన్ని ఏప్రిల్ 12వ తేదీన విమానంపై నుండి దేశం మొత్తం వెదజల్లుతారు.

రక్షణ మంత్రి శ్రీ చవాన్ నెహ్రూ అస్థికల పాత్రను ఇద్దరు సైనికోద్యోగులకు అప్పగించారు.

తమకు అప్పగించిన ఈ అస్థికల పాత్రను సైనికోద్యోగులు కాపి పోకుండగా రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన ఉన్నతోద్యోగులూ, ఎయిర్ మార్షల్ ఇంజనీరు, తదితర అధికారులు బారులు తీరి పైనిక వందనం చేశారు.

నెహ్రూ నివాస గృహంలో చేరి ఉన్న జీవు వద్దకు అస్థికలను కొనిపోక ముందు శ్రీమతి విజయలక్ష్మి పండిట్, శ్రీమతి కృష్ణ హఠీసింగ్, నెహ్రూ కుటుంబ సభ్యులూ బెంగాలు గవర్నరు కుమారి పద్మజానాయుడు అస్థి పాత్రకు పుష్పాలను సమర్పించారు.

తరువాత అస్థికల పాత్రను వైమానిక ప్రధాన కేంద్రానికి కొనిపోయారు. ఇక్కడ 5 రోజులపాటు అస్థికల పాత్రను ఉంచుతారు. తరువాత నెహ్రూ కోరిక ప్రకారం సప్తక్షేత్రాలపై వెదజల్లే నిమిత్తం ఈ చితాభస్మాన్ని భారత వైమానిక దళానికి చెందిన వివిధ యూనిట్లకు పంపుతారు.

తన చితాభస్మాన్ని విమానాలమీద మండే సప్తక్షేత్రాలలో వెదజల్లడంద్వారా భారతభూమి మృత్తికలో కలసిపోయి విడదీయరాని భాగంగా కావాలని నెహ్రూ తన వీలునామాలో కోరిన విషయం పాఠకులకు విదితమే.

రాష్ట్రపతి ముఖ్యపట్నాల సమీపంలోగల మంచి పొలాలమీద దాదాపు వేయి అడుగుల ఎత్తు నుండి ఉదయం 8-12 గంటలమధ్య చితాభస్మాన్ని వెదజల్లడం జరుగుతుందని ఏర్పాట్లను బట్టి తెలుస్తూవుంది.

ఆంధ్ర దేశంలో నెహ్రూ అస్థికల నిమజ్జనం

హైద్రాబాద్, జూన్ 8

ఈ నెల 8 న కర్నూలువద్ద తుంగభద్రా నదిలో నిమజ్జనం చేయడానికై శ్రీ నెహ్రూ అస్థికలపాత్ర ఈ ఉదయం కర్నూలుకు తీసుకొని వెళ్లారు.

బెంగుళూరువెళ్లే ప్యాసింజర్‌కు తగిలించిన ప్రత్యేక బోగీలో ఈ పాత్రను నందయాల రాష్ట్ర మంత్రి డా॥ ఎం ఎస్ లక్ష్మీనరసయ్య, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి తీసుకువెళ్లారు

అలాంటివే మూడు పాత్రలు విజయవాడ, రాజమండ్రి, నెల్లూరు పట్టణాలకు ప్రత్యేక బోగీలో నందబడాయి.

జమ్మూలో నెహ్రూ అస్థికలకు వేలాది ప్రజల శ్రద్ధాంజలి

జమ్మూ, జూన్ 5

ఢిల్లీనుండి నెహ్రూ అస్థిపాత్రను నదరెరియా సర్ నేదిక్కడికి కొనివచ్చారు జమ్మూ కంటోన్మెంట్‌నుండి పెరేడ్‌గ్రౌండుకు వెళ్ళే 6 మైళ్ళ సర్వంతం బాటలో ప్రజలు క్రిక్కిరిసి నెహ్రూ అస్థికలకు శ్రద్ధాంజలి ఘటించారు.

అస్థిపాత్రను టావులేని కారులో పట్టణ ప్రధానవీధులనుండి ఊరేగింపుగా కొనిపోయే సమయం ప్రజలు పుష్పవృష్టి కురిపించి 'దాదా నెహ్రూ అమర్‌రహే' అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు

ప్రజలు శ్రద్ధాంజలి ఘటించేందుకు వీలుగా అస్థిపాత్రను దాదీని క్రింద పెరేడ్ గ్రౌండ్‌లో వుంచారు

పఠాన్‌కోటనుండి జమ్మూ పోయేమార్గంలో అనేక చోట్ల వేలాది మంది ప్రజలు నెహ్రూ చితా భస్మానికి శ్రద్ధాంజలి ఘటించేందుకు మూగారు

నేటి ఉదయం పఠాన్ కోట స్టేషనుకు అస్థిపాత్ర చేరగానే పైనికులు ఆయుధాలను క్రిందకు తిప్పి పైనిక వందనం చేశారు.

ఈ నెల 10వ తేదీ బెంగాల్‌లో నిమజ్జన

కలకత్తా, జూన్ 8

నెహ్రూ చితాభస్మాన్ని తీసుకొని బెంగాల్ గవర్నరు కుమారి పద్మజా నాయుడు ఈ నెల 9వ తేదీన ఇక్కడికి వస్తారు.

ఇక్కడ పెరేడ్‌గ్రౌండులో ప్రత్యేకంగా నిర్మించిన పేటికపై ప్రజలు సందర్శించడానికి వీలుగా అస్థిపాత్రను ఉంచుతారు

పదవతేదీన ఈ అస్థికలను బారక్‌పూర్ గాంధీఘాట్‌కు తీసుకవెళ్ళి గంగానదిలో నిమజ్జనం చేస్తారు. ఈ చితాభస్మంలో, కొంత భాగాన్ని ఉత్తరబెంగాల్ ప్రాంతంలో, హిమాలయప్రాంతాలలో విమానాల పైనుండి వెదజల్లుతారు.

నెహ్రూ చితాభస్మాన్ని తమకు అప్పించవలసినదిగా అనేకమంది మిత్రులూ, ఇతరులూ కోరారని కాని ఈ కోర్కెలను తీర్చడం సాధ్యంకాదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి సేన్ నే డిక్కడ పత్రికలవారితో చెప్పారు.

మద్రాసు సమీపంలో ఎన్నూర్ వద్ద 300 మెగావాట్ల ఒక థర్మల్ విద్యుత్ స్కీంద్రాన్ని ప్రభుత్వ రంగంలో యేర్పాటు చేయతల పెట్టారు.

జెక్ రుణంద్వారా నూతన పరిశ్రమలు

విద్యుత్ పరికరాలు, ట్రాక్టర్లు మొదలగు యంత్ర ఉత్పత్తికి తోడ్పాటు

న్యూఢిల్లీ జూన్ 5

ఇటీవల సంతకాలు జరిగిన భారత-జెక్ రెండవ ఆర్థిక ఒప్పందంద్వారా రూ॥ 40 కోట్ల విలువగల యంత్రాలు దేశంలోని కొన్నిచిన్న పారిశ్రామిక సముదాయాలకు సరఫరా చేయబడుతాయని యంత్ర విభాగాల ఎగుమతిసంస్థ అధ్యక్షుడు జోనాస్ ఈ దినం యిక్కడ విలేకరులతో చెప్పారు.

భారత - జెక్ ఆర్థిక ఒప్పందంలోని అంశాలను గురించి భారత ప్రభుత్వం నుండి వివరణలు పొందడానికి, జెక్ సహాయంతో ఇక్కడ నిర్మింపబడుతున్న పారిశ్రామిక పరకాల నిర్మాణంలోని అభివృద్ధిని పరిశీలించడానికి, జెకోస్లావేకియా పరిశ్రమల ప్రతినిధులతో కలసి జోనాస్ యిప్పుడు భారతదేశానికి వచ్చివున్నారు. ఆయన యిప్పటికి పిటిపాడుదల విద్యుద్బలాల మంత్రి డాక్టర్ కె. యల్ రావుతోనూ, భారీపరిశ్రమల మంత్రి సుబ్రహ్మణ్యంతోనూ సంప్రదింపులు జరిపినారు.

తిరుచిరాపల్లిలోని బాయిలర్ కర్మాగారాన్నీ రామచంద్రపురంలోని భారీ విద్యుత్పరికరాల కర్మాగారాన్నీ విస్తరించబోస్తే, వాటి ఉత్పత్తి శక్తిని రెట్టింపు చేయడానికి ఈ కొత్తరుణం వినియోగింపబడుతుందని జోనాస్ అన్నారు.

ఒక్కొక్కటి 5000 టన్నుల ఉత్పత్తి శక్తిగల యంత్రపరికరాల కర్మాగారాలు రెండు నిర్మితమవడానికికూడా యీ రుణం వినియోగింపబడుతుంది. 110 మెగావాట్ల ఉష్ణ విద్యుత్ కర్మాగారాలు కూడా రెండు నిర్మింపబడుతాయి వీటిలో కనీసం 30 శాతం భారతీయుల పాల్గొంటారు. ఈ రుణ సహాయంతో ఒక ట్రాక్టర్ల కర్మాగారం కూడా నిర్మింపబడుతుంది.

ఈ రుణసహాయంతో ఈ క్రింది వస్తువులు కూడా సరఫరా చేయబడతాయి, పైపక్కాలకు కావలసిన పరికరాలు, తిరుచి బాయిలర్ కర్మాగారానికి, రామచంద్రపురం కర్మాగారానికి, ఆ రాంచీ భారీ యంత్ర పరికరాల కర్మాగారానికి, వాల్లానగర్‌లోని పి సెంటు కర్మాగారాల పరిశ్రమకూ కావలసిన విడిభాగాలు, ఉభయ ప్రభుత్వాలూ ఒప్పందం చేసుకొనబోయే యితర పారిశ్రామిక పరకాలు.

ఈ వస్తువులు అందజేయడానికి ఒప్పందాలు 1967 డిసెంబర్‌లో చేసుకోబడతాయి.

అవసరమైన సమాచారం చేకరించిన తరువాత యీ ఎత్తుకాలను గురించిన సవివరమైన రిపోర్టులు తయారు చేయడం జరుగుతాయని జోనాస్ అన్నాడు యింతలో కర్మాగారాల స్థలాలను భారత ప్రభుత్వం ఎన్నుకోవలసి వుంది ఈ కర్మాగారాలకు కావలసిన సామగ్రిని ఉత్పత్తి చేయడం, అందివ్వడం గురించి వీలైనంత త్వరలో చర్చలు సాగించడానికి తమ ప్రభుత్వం ఉవ్విళ్లూరుతున్నదని ఆయన అన్నారు.

భారతదేశ సరుకులను ఎగుమతి చేయడం ద్వారా భారతదేశం ఈ రుణం తీర్చుతుందని ఆయన అన్నారు.

చైనాలో పట్టణ వాసులకు సైనికశిక్షణ

పెకింగ్, జూన్ 8

"దేశ ప్రజలంతా సైనికులు

ఆంధ్ర విశ్వ విద్యాలయ పి. యు. సి. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 7

1964 మార్చి - ఏప్రిల్‌లో జరిగిన ప్రీ-యూనివర్శిటీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారి రిజిష్టర్డు నెంబర్ల ప్రొవిజనల్ లిస్టు ప్రకటిస్తున్నాం.

న్యూ రెగ్యులేషన్సు

ఫస్టుక్లాసు

1 5 63 75 137 50 64 65 509 99 634 50 711 904 05 37 74 1102 05 35 39 79 88 1231 34 35 43 81 1303 21 39 62 76 78 1426 1679 1972 75 79 99 2190 93 99 2204 61 73 74 458 521 31 43 44 716 75 80 833 61 87 927 3104 47 58 62 3356 59 71 73 98 406 37 39 46 61 510 11 82 98 639 48 736 79 906 21 25 51 58

4003 11 43 218 20 30 312 59 73 891 943 64 71 5024 29 42 133 37 47 92 206 437 73 760 62 68 76 83 85 95 817 56 58 68 6048 400 43 74 758 79 94 839 53 70 77 913 44 53 64 73 7005 14 26 38 91 155 208 42 44 49 59 469 75 80 87 637 67 70 7712 45 48 67 88 89

8008 77 89 287 364 381 559 610 13 64 70 83 791

9051 60 64 141 92 204 96 300 05 07 488 793 98 823 40 51

10298 364 367 89 498 573 692 95 705 46 47 52 56 60 61 64 65 71 72 73 74 75 86 90 91 92 800 02 05 06 12 14 18 20 28 32 34 39 49 53 56 60 66 67 68 71 75 78 80 84 90 93 94 99 900 02 03 04 08 10 11 12 18 20 22 24 31 32 38 39 44 45 46 49 53 54 to60 63 64 65 66 69 70 73 74 77 80 84 86 87 89 90 99

11001 03 05 10 11 13 14 15 17 19 20 22 24 30 31 32 35 35 37 38 40 42 43 47 49 54 55 77 96 97 152 73 74 81 83 88 91 93 99 219 28 37 51 56 59 60 72 80 86 93 94 95 96 300 304 306 14 16 26 28 33 35 42 48 65 79 80 427 33 42 43 79 502 61 65 79 89 90 94 600 03 06 09 30 31 32 86 768 77 801 24 25 70 75 912

12420 13154 13243 13260 282 301 310 317 325 331 341 355 368 390 576 582 601 622 783 813 875

సెకండుక్లాస్

24 95 120 67 280 90 309 411 24 92 510 97 623 36 40 42 43 44 59 66 714 19 23 55 813 26 908 11 22 26 27 28 29 30 33 35 40 48 49 57 61 66 75 81 88 99 1011 44 53 54 61 107 44 86 205 28 36 42 48 88 93 315 19 24 40 41 44 55 63 74 88 413 15 39 41 42 45 46 96 99 572 640 58 80 829 82 98 969 2013 33 47 54 80 85 121 214 30 37 43 45 59 80 87 88 92 93 332 43 60 73 75 92 97 400 16 21 33 39 52 61 66 67 81 89 92 504 05 06 10 19 42 72 81 622 81 722 55 60 82 802 13 16 26 43 58 82 96 949 55 62 75 76 77 80 88

3020 29 31 86 96 102 17 35 48 61 89 98 295 307 11 43 49 51 64 68 76 80 83 88 96 400 04 05 14 26 31 44 49 60 67 73 78 502 57 85 93 94 95 607 23 26 47 49 53 54 58 77 84 91 708 22 30 31 33 40 47 55 68 70 93 808 34 38 50 62 68 70 75 82 83 96 934 62 66 73 74 82 83 86 93 94

4017 47 62 71 78 86 97 127 31 33 34 43 71 74 84 91 98 200 04 08 19 27 31 42 46 64 69 83 94a 306 10 25 38 41 46 55 60 61 62 72 79 80 83 85 91 425 36 91 662 83 762 08 77 87 95 803 16 30 63 65 68 69 70 82 92 94 98 900 01 26 41 55 69 76 78 90

5000 17 19 45 47 51 115 22 41 44 85 89 215 17 25 35 55 65 75 90 92 93 95 300 14 19 21 24 27 30 33 36 37 53 69 72 97 419 45 62 78 87 561 89 679 90 700 30 33 70 93 848 54 91 907 10 18 71 6009 47 61 62 90 139 87 93 335 62 73 455 72 76 81 88 939 91 99 524 30 33 51 73 82 624 83 85 716 20 24 56 63 67 76 83 801 03 03 27 28 30 32 33 40 73 74 87 88 909 12 21 46 61 69 72 76 87 7008 16 23 28 42 52 98 108 25 26 61 70 73 74 95 217 32 40 319 25 37 51 441 43 56 90 500 44 45 48 54 75 603 82 84 85 90 96 97 710 32 35 72 79 85 93 99 800 02 10 13 18 34 39 45 51 62 69 78 92 903 10 20 22 25 28 30 35 36 54 64 66 73 74 81 97 8002 05 12 19 24 39 41 56 61 75 78 129 93 221 77 84 305 16 36 48 414 16 21 25 65 68 69 86 560 80 609 65 67 75 78 728 33 59 833 62 982 83 84 85 9055 88 100 11 21 40 57 65 85 95 96 215 29 33 59 73 308 13 16 87 98 449 531 40 42 43 96 661 757 58 70 85 87 813 30 38 49 50 983 87

10157 88 297 303 12 20 55 91 96 411 15 24 83 93 502 20 33 43 98 607 81 85 89 99 702 14 26 28 29 32 34 49 50 55 58 59 63 80 81 83 84 87 93 95 99 808 11 21 24 27 30 41 42 57 59 62 64 73 79 86 87

10889 95 98 906 09 27 34 37 51 52 85 96 97 98

11002 12 21 25 26 44 50 51 52 57 59 61 70 75 78 81 87 88 89 92 104 07 08 11 13 14 15 22 24 26 28 32 33 34 35 40 41 46 51 54 61 62 66 68 69 85 92 95 206 09 11 15 16 18 20 21 24 25 27 30 35 39 41 42 43 47 49 50 57 65 71 75 76 77 78 83 85 89 97 98 302 08 12 18 24 30 41 51 55 60 64 70 71 75 76 85 400 34 39 77 84 507 09 20 23 27 32 34 42 43 46 49 51 56 58 64 76 95 610 13 14 18 25 to 29 35 38 42 67 77 78 79 82 84 98 718 31 44 58 72 73 86 95 98 808 14 26 34 45 51 57 83 913 28 31

12000 02 57 59 88 99 111 52 53 59 65 227 29 83 318 35 57 402 14 19 25 to 28

13013 15 16 17 82 92 98 106 27 249 51 57 373 75 88 404 51 83 84 88 540 87 91 611 23 82 707 62 63 77 81 82 87 816 22 45 70 71 95 907

థర్డుక్లాస్

2 3 4 6 10 12 17 18 19 20 28 33 51 59 61 67 74 87 90 91 93 96 98 99 107 10 11 14 15 32 40 48 54 55 72 208 28 33 41 43 44 58 66 84 87 88 92 302 08 10 30 44 81 92 99 403 16 18 97 511 12 20 27 29 36 38 44 45 49 50 58 61 65 78 84 90 91 605 03 18 24 27 28 30 32 38 46 64 76 91 93 94 95 704 09 13 17 21 29 32 39 49 53 59 64 67 71 72 74 77 79 86 88 90 91 94 95 99 801 12 24 35 36 61 62 63 65 68 75 902 13 15 17 23 24 41 to 45 47 51 55 56 59 65 67 76 to79 82 83 84 87 91 93 94 97 98

1000 02 03 06 07 08 10 12 13 14 20 21 23 24 26 29 30 32 33 36 39 41 42 43 45 46 48 49 52 55 57 58 59 63 68 73 74 78 81 86 92 100 08 09 25 33 36 43 56 58 63 67 71 72 74 76 89 93 99 201 03 07 11 12 14 16 17 18 20 25 33 45 50 55 60 67 68 74 82 87 91 97 304 07 09 12 13 17 20 28 48 53 54 58 61 65 70 71 72 79 89 90 94 401 07 08 11 12 17 18 24 27 28 32 33 35 44 52 55 57 58 59 60 65 68 70 77 78 88 89 93 503 05 10 14 19 23 28 30 40 44 46 47 57 65 71 74 77 82 98 621 25 32 39 46 50 55 57 59 70 72 78 86 93 711 12 26 29 31 37 39 42 46 47 49 51 53 54 55 56 60 64 79 95 98 801 07 12 14 20 21 22 24 25 43 44 63 73 81 84 901 61 73 80 81 82 85 86 93 96 98

2003 07 12 17 20 29 36 40 41 43 45 48 55 58 60 64 67

